నిలిచిన ఇసుక రవాణా

- ఇసుక అక్రమ రవాణా అవుతోందన్న ఫిర్యాదుతో అధికారుల నిర్ణయం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న గృహ నిర్మాణదారులు
- ఉపాధి కోల్పోతున్న కూలీలు



తుడిమిడి వద్ద ట్రాక్టర్లలోకి ఇసుక నింపుతున్న కూలీలు (ఫైల్)

శాలిగౌరారం: శాలిగౌరారం మండల సరిహద్దు వెంట ఉన్న మూసీనది ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక రవాణాను అధికారులు నిలిపివేశారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని ఫిర్యాదులు అందడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇసుక లేకపోవడంతో గ్రామాల్లో పలువురు చేపట్టిన గృహ నిర్మాణాలు నిలిచిపోయాయి. దీంతో నిర్మాణ రంగంపై ఆధారపడి జీవనోపాధి పొందే ప్రజలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారు.

ఐదు ఇసుక రీచ్‌లు

శాలిగౌరారం మండల సరిహద్దు గ్రామాలైన ఉప్పలంచ, మనిమద్దె, గురుజాల, తుడిమిడి, చిత్తలూరు, వంగమర్తి, ఇటుకులపహాడ్ గ్రామాల వెంట ఉన్న మూసీ నది నుంచి ఇసుక రవాణాకు ప్రభుత్వం ఐదు రీచ్‌లను ఏర్పాటు చేసింది. అందులో మనిమద్దె, గురుజాల, తుడిమిడి ఇసుక రీచ్‌లు జిల్లా మైనింగ్‌శాఖ పరిధిలోని సాండ్ ట్యాక్స్ రీచ్‌లు కాగా.. వంగమర్తి, ఇటుకులపహాడ్ ఇసుక రీచ్‌లు టీఎస్ఎండీసీ(తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) పరిధిలో ఉన్నాయి.

ఫిర్యాదులు అందడంతో..

మండలంలోని మూసీనది వెంట తుడిమిడి, గురుజాల, మనిమద్దె గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాండ్‌ట్యాక్స్ ఇసుక రీచ్‌లనుంచి ఆన్‌లైన్ పద్ధతిలో ఇసుక రవాణా జరుగుతోంది. అయితే మండలం నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ప్రజాప్రతినిధులకు కొందరు సమాచారం అందించారు. దీంతో ఆ ముఖ్య ప్రజాప్రతినిధి జిల్లా ఉన్నతాధికారుకు ఫోన్‌చేసి ఇసుక రవాణా ప్రక్రియ మొత్తాన్ని నిలిపి వేయించారు.

పెండింగ్‌లో 950 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక

తుడిమిడి, గురుజాల, మనిమద్దె గ్రామాల సాండ్ ట్యాక్స్ రీచ్‌ల నుంచి ఇసుక కోసం శాలిగౌరారం తోపాటు నకిరేకల్, కట్టంగూరు, నార్కట్‌పల్లి మండలాలకు ఎక్కువగా ఆన్‌లైన్‌లో బుకింగ్‌లు జరుగుతుంటాయి. వారం క్రితం ఇసుక రవాణా నిలిపివేసే నాటికి మూడు సాండ్‌ట్యాక్స్ రీచ్‌ల పరిధిలో 950 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక రవాణా నిలిచిపోయింది. వినియోగదారులు ఇసుక కోసం ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించినప్పటికీ నేటికీ ఇసుక అందలేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఇంటి నిర్మాణం ఆగిపోయింది



కట్టంగూరు గ్రామంలో నూతనంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నా. ఇంటి నిర్మాణానికి ఐదు ట్రిప్పుల ఇసుకను రెండు వారాల క్రితం ఆన్‌లైన్‌లో బుకింగ్ చేశా. ఇప్పటివరకు ఒక ట్రిప్పు ఇసుక కూడా రాలేదు. ఇసుక లేకపోవడంతో ఇంటి నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

–చెవుగోని చంద్రయ్య, కట్టంగూరు మండలం

ఇసుక రీచ్‌లను పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం

మూసీనది నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాండ్ ట్యాక్స్ ఇసుక రీచ్‌ల మాటున అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఇసుక ఆన్‌లైన్ సరఫరాను నిలిపివేశాం. జిల్లా ఉన్నతాధికారులతో కలిసి ఇసుక రీచ్‌లను పరిశీలిస్తాం. అనంతరం ఉన్నతాధికారులకు నివేదికను అందజేస్తాం. వారి ఆదేశానుసారం సాండ్ ట్యాక్స్ ద్వారా ఆన్‌లైన్ ఇసుక రవాణాకు అనుమతిస్తాం.

– జాకోబ్, జిల్లా మైనింగ్‌శాఖ ఏడీ, నల్లగొండ

కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు, సీఐటీయూ నాయకులు

నల్లగొండ టూటౌన్: మున్సిపాలిటీల్లో పనిచేసే కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో 65 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని, వారిని రెగ్యులరైజ్ చేసేవరకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రూ.25 లక్షల ఇన్‌స్రూ పథకాన్ని అమలు చేయాలన్నారు. కార్మికులకు విద్యార్హత ప్రకారం పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో మున్సిపాలిటీల ఎదుట ధర్నా చేస్తామని, వచ్చే నెల 8న సీడీఎంఏ కార్యాలయం ఎదుట వేలాది మంది కార్మికులతో ధర్నా చేస్తామన్నారు. సీఐటీయూ నాయకులు అవుట సైదులు, దండంపల్లి సత్తయ్య, జిట్ట నగేష్, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె.వి.కృష్ణ, పేర్ల సంజీవ, కత్తుల సైదులు, లింగస్వామి, సయ్యద్ హుస్సేన్, వెంకటయ్య, జానిబాబ, మాచర్ల సైదులు, రాములు, రజిత, ఆండాలు, కృష్ణవేణి పాల్గొన్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి



నల్లగొండ టూటౌన్ : దీన్‌దయాళ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు



చండూరులో..

నల్లగొండ టూటౌన్ : దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలోని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, చింతా ముత్యాల్‌రావు, దాయం భూపాల్‌రెడ్డి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లోకనబోయిన రమణ, పోతెపాక లింగస్వామి పాల్గొన్నారు.

దీన్‌దయాళ్‌నగర్ సురదాస్ భవన్‌లో ..

నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ దీన్‌దయాళ్‌నగర్ సురదాస్ భవన్‌లో దీన్‌దయాళ్ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు, దామోదర్‌రావు, కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్: దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నల్లగొండ మండలంలోని వెలుగుపల్లిలో బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు పోతెపాక సాంబయ్య, బూత్ అధ్యక్షుడు పోతెపాక నవీన్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు శంకర్, వెంకన్న, సైదాచారి, శరత్, విజయ్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.

చండూరు : జనసంఘ్ వ్యవస్థాపకుడు, బీజేపీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని మున్సిపల్ కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ, మంచుకొండ రామ్మూర్తి, బోడ ఆంజనేయులు, నకేరేకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, పేర్ల గణేశ్, అన్నెపర్తి యాదగిరి, సోమ శంకర్, సామ వెంకట్ రెడ్డి, బొబ్బిలి శివ, రావిరాల శ్రీను, చెనగాని శేఖర్, మాదగోని స్వామి, దోటి శివ, చిట్టిప్రోలు వెంకటేశం, గొల్లూరి వెంకన్న, పాలకూరి నరసింహ, సాగర్, మల్లేష్, శంకర్, రాజు, ప్రకాష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ

చిట్యాల: స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంఈఓగా పానుగోతు సైదానాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనను పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ అధ్యక్షుడు కంచర్లకుంట్ల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎంలు కోసనపు కరుణాకర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, అంబటి సత్తయ్య, పీఆర్‌టీయూ టీఎస్ గౌరవ అధ్యక్షుడు బాదం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం ఎంఈఓగా సైదులు

శాలిగౌరారం: మండలంలోని పెర్కకొండారం జెడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సైదులు ఇన్‌చార్జ్ మండల విద్యాధికారిగా నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం ఆయన మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో బాధ్యతలు స్వీకరించారు.

చండూరు ఎంఈఓగా సుధాకర్‌రెడ్డి

చండూరు : చండూరు మండల ఎంఈఓగా సుధాకర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం బోడంగిపర్తి హైస్కూల్లో హెచ్ఎంగా పనిచేస్తున్నారు .

గట్టుప్పల్ ఎంఈఓగా అమృతాదేవి..

గట్టుప్పల్ ఎంఈఓగా అమృతా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె ప్రస్తుతం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్నారు.

కేతేపల్లి ఎంఈఓగా రాజేంద్రప్రసాద్

కేతేపల్లి: మండలంలోని చెర్కుపల్లి జెడ్పీ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఎ.రాజేంద్రప్రసాద్‌ను కేతేపల్లి ఇన్‌చార్జ్ ఎంఈఓగా నియమితులయ్యారు. ఈమేరకు ఆయన బుధవారం కేతేపల్లిలో ఎమ్మార్సీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

నల్లగొండ టౌన్: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావం సందర్భంగా బుధవారం వాసవీ క్లబ్ నల్లగొండ గ్రేటర్ అధ్యక్షుడు గుబ్బ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక రామకోటి స్తూప ఆలయ సమీపంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. దుప్పట్ల దాత పోలా భిక్షపతి, క్లబ్ ప్రధాన కార్యదర్శి పల్లేర్ల సాయి తరుణ్, వనమా నరసింహ, గుబ్బ లీలారాణి, హరిత, దాచేపల్లి రజిత, బండారు వెంకటేశ్వర్లు, కుక్కడపు శ్రీనివాస్, గోవర్ధన్ పాల్గొన్నారు.

నేడు విగ్రహ ఆవిష్కరణ

మర్రిగూడ: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవిష్కరించనున్నట్లు మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత

కనగల్ : మండలంలోని చర్లగౌరారం గ్రామ హైస్కూల్ విద్యార్థులకు గుత్తా అమిత్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ నాయకుడు చిలకరాజు శ్రీనివాస్ బుధవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాంబాబు, కూసుకుంట్ల రాజారెడ్డి, కలకూరి నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేఫ్టీ మోకులపై శిక్షణ

నకిరేకల్ : పట్టణంలోని కాటమయ్య ఆలయం సమీపంలో ఎక్సైజ్, బీసీ సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నకిరేకల్ ఎక్సైజ్ పరిధిలోని నకిరేకల్, కట్టంగూరు, కేతేపల్లి మండలాల కల్లు గీత కార్మికులకు బుధవారం సేఫ్టీ మోకులు ఉపయోగించే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఎక్సైజ్ సీఐ మద్దెల మల్ల య్య, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సంజీవ, స్థానిక కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్, బెల్లంకొండ వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోండి : ఏఓ

కనగల్ : మండల పరిధిలో భూమి కలిగి ఉండి, రేషన్ కార్డు లేని కారణంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోవాల్సిన రైతులు ఇంకా 298 మంది ఉన్నారని మండల వ్యవసాయ అధికారి బెజవాడ అమరేందర్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారంతా కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఒంటరి మహిళలు, వితంతువులు, వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న రైతులు పట్టా పాస్ బుక్, భార్యాభర్తల ఆధార్ కార్డుల జిరాక్స్‌లతో మండల వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పట్టుదల ఉంటే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు

శాలిగౌరారం: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకుంటే భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యలను చేరుకోవచ్చని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులకు పల్‌రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి పల్‌రెడ్డి రాంరెడ్డి ఎస్ఎంఎంఎస్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను సమకూర్చారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ సీఈఓ ముఖ్య అతిథిగా హాజరై స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసి మాట్లాడారు.ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, విద్యుత్ డీఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ శ్రీధర్, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



కల్యాణ లక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని ఐశ్వర్య సాయి కల్యాణ మండపంలో బుధవారం నకిరేకల్ పట్టణం, మండలంలో 54 మంది లబ్ధిదారులకు, చిట్యాల మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జమురుద్దీన్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు చౌగోని రజితశ్రీనివాస్, గాజుల సుకన్య శ్రీనివాస్, యాసారపు లక్ష్మీ వెంకన్న, మట్టిపల్లి కవితా వీరు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

మర్రిగూడ: విధుల్లో నిర్లక్ష్యం వహించిన మర్రిగూడ మండలంలోని ఖుదాబాక్షపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు బుధవారం ఎంపీడీఓ జి.చినమునయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయ పాలన పాటించకపోవడం, నీటి సరఫరా మోటార్లు రిపేర్ చేయించకపోవడం, బతికున్న మహిళలకు మరణ ధృవీకరణ పత్రం జారీ చేయడం వంటి నిర్లక్ష్యానికి కార్యదర్శి పాల్పడుతున్నారని ఆరోపించారు. వినతిపత్రం అందించిన వారిలో పాండు, ఆంజనేయులు ఉన్నారు.

బాలప్రదీప్‌కు నివాళి

కట్టంగూర్ : విద్యావేత్త కసుమూరి బాలప్రదీప్ 13వ వర్ధంతిని మండల కేంద్రంలోని సాందీపని పాఠశాలలో బుధవారం నిర్వహించారు. బాలప్రదీప్ విగ్రహానికి పాఠశాల కరస్పాండెంట్ కసుమూరి ప్రేమలత పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సాందీపని హైస్కూల్‌కు చెందిన 2005–06 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు రూ.30వేల విలువ చేసే ఫర్నీచర్‌ను పాఠశాలకు అందజేశారు. హెచ్ఎం రాములు, గట్టిగొర్ల యాదగిరి, మాంద్ర సంపత్, రెడ్డిపల్లి శంకర్, కిరణ్, పూర్వ విద్యార్థులు బత్తిని నాగరాజు, మన్నెం వెంకటేష్, పులకరం లోకేష్, సిద్దగోని మల్లేష్, పెద్ది సతీష్, యర్కల వేణు, యర్కల రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యదర్శుల సామూహిక సెలవు



తిప్పర్తి : సెలవు కోరుతూ సూపరింటెండెంట్‌కు లేఖ అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

తిప్పర్తి : తమకు సామూహిక సెలవులు ఇవ్వాలని కోరుతూ బుధవారం తిప్పర్తి మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ అల్తాఫ్ హుస్సేన్‌కు లేఖ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సస్పెండ్ అయిన కార్యదర్శులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కట్టంగూర్ : జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్, గుర్రంపోడు ఎంపీడీఓ సస్పెన్షన్‌ను నిరసిస్తూ బుధవారం కట్టంగూర్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తమకు సామూహిక సెలవులు ఇవ్వాలని కోరుతూ ఇన్‌చార్జ్ ఎంపీఓ చింతమల్ల చలపతికి పంచాయతీ కార్యదర్శులు లేఖ అందజేశారు.

మర్రిగూడ: తమకు సామూహిక సెలవులు ఇవ్వాలని కోరుతూ మర్రిగూడ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, ఎంపీఓ రవికుమార్‌కు లేఖ అందజేశారు. గుర్రంపోడు ఎంపీడీఓను, పంచాయతీ కార్యదర్శులను వెంటనే విధుల్లోకి తీసుకునే వరకు సామూహిక సెలవులు కొనసాగుతాయని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు యూసుఫ్, రాకేష్, రమాదేవి, లక్ష్మీ, నజీరా, అక్షిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోషణ మాసోత్సవాలు

చండూరు(గట్టుప్పల్) : పోషణ మాసోత్సవంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గట్టుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య సిబ్బంది విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి అమృతాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ, డాక్టర్లు భాస్కర్, అశోక్, ఏఎన్ఎంలు కవిత, అంగన్‌వాడీ టీచర్ దుబ్బాక రమ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ముమ్మడి యశోద, శ్రీలత పాల్గొని మాట్లాడుతూ కిశోర బాలికలు రక్తహీనతకు గురికాకుండా పోషకహారంతోపాటు చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు తీసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ దీపక్, వైద్య సిబ్బంది కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఐరన్ మాత్రలు అందించారు. పాఠశాల ఉపాధ్యాయురాలు మంజులత, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు యాదమ్మ, మరియమ్మ, సరళ, తల్లులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు రక్తహీనత పరీక్షలు

కనగల్ : పోషణ మాసోత్సవంలో భాగంగా బుధవారం కనగల్ మండలంలోని చిన్నమాదారం, జి.యడవల్లి గ్రామ ప్రభుత్వ హైస్కూళ్లలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మల పాల్గొని పోషకాహారం, యోగా, బాల్యవివాహాలు వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎంఎల్ హెచ్ ప్రియాంక, డాక్టర్ సాయి శిల్ప, మంజుల, శ్రీలత, పద్మ, విజయలక్ష్మి , సునీత, చంద్రకళ, పుష్పలత, మంగా సుకన్య, శైలజ, సూర్యకళ, సునీత, భాగ్యలక్ష్మి, రమణ, రజిత, జ్యోతి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

మర్రిగూడ : ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ జీఓ నంబర్ 25ను ప్రభుత్వం వెంటనే సవరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల ల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి, అదనంగా పీఎస్ హెచ్ఎం పోస్టు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉదావత్ లచ్చిరాం , ఐతరాజు నాగయ్య, వెంకట్‌రె డ్డి, బాలరాజు, శ్రీనివాస్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన నీటినే సరఫరా చేయాలి

మునుగోడు: మిషన్ భగీరథ నీటిని ముందుగా పరీక్షించి నాణ్యత లోపం లేకుండా ఉంటేనే ప్రజలకు సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ డీ. వెంకటేశ్వర్లు సూచించారు. నాల జల మిత్రలో భాగంగా మునుగోడు ఎంపీడీఓ కార్యాలయంలో మునుగోడు, చండూరు మండలాల గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీఎల్‌పీఓ కె. వెంకటేశ్వర్లు, డీ.ఈ ముజీబ్‌హుద్దిన్, ఎంపీడీఓ కె. పూజ, ఎంపీఓ స్వరూపరాణి, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ బి. మణిదీప్, రామచంద్రయ్య, అజయ్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పారదర్శకత పాటించాలి



మునుగోడు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఓటర్లు

మునుగోడు: ఓటర్ల జాబితాలో పారదర్శకత పాటించాలని కోరుతూ మునుగోడుకు చెందిన పలువురు ఓటర్లు బుధవారం మునుగోడు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తాము నివాసం ఉండే రెండో వార్డు నుంచి మూడో వార్డులోకి తమ ఓటు హక్కును మార్చడం సరైంది కాదన్నారు. అన్ని వార్డుల్లో ఒకేరకంగా ఓటర్ల సంఖ్య ఉండాలని కోరారు. అధికారులు స్పందించి ఓటరు జాబితాను సవరించాలని కోరారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి రమేష్, అంజయ్య, దోమ్మాటి చెన్నయ్య, ఏరుకొండ రవి, పాలకూరి లక్ష్మయ్య, బొడ్డుపల్లి అంజయ్య, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవాపై అవగాహన



చండూరు : ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న విద్యార్థులు

చిట్యాల: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీలో ఠాగూర్ విద్యాలయం విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. వీధులను శుభ్రం చేయడంతోపాటు ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించుకోవాలని పట్టణ వాసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఠాగూర్ విద్యాలయం ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్‌కుమార్, ఉపాధ్యాయులు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నమ్ముల ఆనంద్‌కుమార్, బత్తుల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు : స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని గాంధీజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో 'పర్యావరణం–పరిశుభ్రత' పై అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, పర్యావరణ ఇంజనీర్ ఎం .అరవింద్‌రెడ్డి, వార్డు అధికారులు పూర్ణచంద్రరావు, భిక్షం, బిల్ కలెక్టర్ మహేష్, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో..

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా చండూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పిచ్చి మొక్కలను తొలగించి, ఆవరణ శుభ్రం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఘనశ్యామ్, ఎన్ఎస్ఎస్ పీఓ డాక్టర్ ఎన్ శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

మునుగోడు: మండలంలోని నేరటోనిగూడెం ఎక్స్ రోడ్డు నుంచి కచలాపురం వరకు రూ. 2కోట్ల 40 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక



బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల: మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన పలువురు నాయకులు బుధవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొండ వెంకటేశం గౌడ్, కొండ సురేష్‌గౌడ్‌తో పాటు మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాలెం మల్లేష్‌గౌడ్, ఉప్పల సైదులు, పాలెం శ్రీకాంత్, బాతరాజు శివ, లింగస్వామి పాల్గొన్నారు.

కాజ్‌వే పైనుంచి వరద నీటి ప్రవాహం



ఊట్కూరు వద్ద కాజ్‌వే పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు

శాలిగౌరారం: మండలంలోని మాధారంకలాన్–శాలిగౌరారం ప్రధాన రోడ్డుపై ఊట్కూరు గ్రామం వద్ద ఉన్న కాజ్‌వే పైనుంచి వరదనీరు ప్రవహిస్తుండడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. శాలిగౌరారం ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న అడ్లూరు చెరువు నుంచి ఈ కాజ్‌వే ద్వారా వరద నీరు మాధారంకలాన్‌లోని రామ, నీల సముద్రం జంట చెరువుల్లోకి పారుతుంది. మంగళవారం రాత్రి శాలిగౌరారం మండలంలో భారీ వర్షం కురువడంతో శాలిగౌరారం ప్రాజెక్టు అలుగుపోస్తోంది. దీంతో ఆ వరద నీరు అడ్లూరు చెరువు ద్వారా మాధారంకలాన్ జంట చెరువుల్లోకి చేరుతోంది. ఊట్కూరు కాజ్‌వేకు ఉన్న కల్వర్టు సిమెంట్ పైపులు ఇసుక మేటలతో నిండిపోవడంతో వరదనీరు మొత్తం కాజ్‌వే పైనుంచే ప్రవహిస్తోంది. 365వ నంబర్ జాతీయ రహదారి నుంచి మండల కేంద్రానికి వచ్చేందుకు ఈ రోడ్డే ప్రధానమైనది. దీంతో మండలంలోని ఊట్కూరు, మాధారంకలాన్, పెర్కకొండారం, ఇటుకులపహాడ్, వంగమర్తి గ్రామాల ప్రజలతోపాటూ తుంగతుర్తి నియోజవర్గంలోని వివిధ మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

బెల్టు షాపుల్లో మద్యం విక్రయిస్తే చర్యలు



మాట్లాడుతున్న నాంపల్లి సీఐ నవీన్‌కుమార్

మర్రిగూడ : బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నాంపల్లి సీఐ ఎ.నవీన్‌కుమార్ అన్నారు. మర్రిగూడ మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్ముతున్న వారికి బుధవారం పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మితే రూ.5లక్షల జరిమానాతోపాటు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామన్నారు. ఎస్ఐ కె.రంగారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల నిర్మూలన కమిటీ ఎన్నిక

మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ అధ్యక్షతన బెల్ట్‌షాపుల నిర్మూలన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె.రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ బెల్ట్‌షాపుల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.మాజీ సర్పంచ్ కొట్టం రమేష్, ఇడగోని వెంకటేష్, కొట్టం శ్రీను, రమేష్, జంగయ్య, ఎండీ.నజీర్, పాండురంగారావు, యాదయ్య, బాలకిషన్, నరసింహ, సతీష్, యాదయ్య, ఉషమ్మ, అండాలు, నిర్మలమ్మ, నాగమణి, మిస్రిన్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నల్లగొండ టౌన్: భగత్ సింగ్ జయంతి ఉత్సవాల కరపత్రాలను బుధవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ ఆవిష్కరించారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ భగత్ సింగ్ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి అక్టోబర్ 10 వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్, కట్టా లింగస్వామి, కర్లపూడి రాము, మాదాసు రావణ్, రఘువరన్, శివ, కిరణ్, నాగయ్య, మహేష్, జగదీష్, యాదగిరి నరసింహ పాల్గొన్నారు.

పేద ప్రజల రాజ్యం రావాలి

కనగల్: పేద ప్రజల రాజ్యం రావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల నుంచి అత్యధికంగా పన్నులు వసూలు చేస్తోందని, అయినప్పటికీ సంక్షేమం, అభివృద్ధి శూన్యమని అన్నారు. కార్యక్రమంలో కానుగు లింగస్వామి, ఎండీ అక్రమ్, ఎండీ సుల్తానా, రాంబాబు, కంబాలపల్లి శ్రీరాములు, మాధవి, సాయమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.